# ప్రజా ముచ్చట
తెలుగు దినపత్రిక
మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



PM ప్రజా ముచ్చట తెలుగు దిన పత్రిక
విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
అనుభవం, ఆసక్తిగలవారు
99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | గురువారం,జూన్5.2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1


## దేశంలో జనాభా లెక్కలకు ముహూర్తం ఫిక్స్

- 2027 మార్చి 1 నుంచి దేశంలో తదుపరి జనాభా గణన
- 70 ఏళ్ల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాల సేకరణ
- జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబర్‌లోనే ప్రారంభం
- పారదర్శకత కోసమే కుల గణన అంటున్న కేంద్ర ప్రభుత్వం



## త్వరలోనే భారత్ లో స్టార్ లింక్ సేవలు

- దేశంలో ఎలాన్ మస్క్ స్టార్ లింక్‌కు త్వరలో అనుమతులు జారీ అవుతాయన్న కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా
- స్టార్ లింక్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను టెలీకమ్యూనికేషన్స్ శాఖ జారీ చేసిందన్న మంత్రి
- సుదూర ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు



## తెలంగాణలో జోరుగా ఈవీ వాహనాల కొనుగోళ్లు..



- తెలంగాణలో 2 లక్షల మార్కు దాటిన 'ఈవీ'లు
- ఈవీలతో వాటి యజమానులకు, పర్యావరణానికి మేలు
- కాలుష్య నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యధికంగా 80 శాతం బైక్‌లు

## అమరావతిలో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం

- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశం
- 11 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్న లోకేశ్
- ఈ ప్రాజెక్టుల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం అని వెల్లడి





2

## కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపే....

### రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు..

- కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం
- ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు
- ఇది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని విమర్శ
- రైతుల సంక్షేమం కోసమే కాళేశ్వరం కట్టామని వెల్లడి

హైదరాబాద్,జూన్4,
కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐపీ)పై జరుగుతున్న విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యగా మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆమె విమర్శించారు. ఈ ప్రాజెక్టులో జరిగినట్లు చెబుతున్న ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. కేసీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే... మొత్తం తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన హృదయవిదారకం

- బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది అభిమానులు మృతి, 30 మందికి పైగా గాయాలు
- చిన్నస్వామి స్టేడియం వెలుపల చోటుచేసుకున్న దుర్ఘటన



## సైన్యాన్ని కించపరిచే హక్కు లేదు...

- సైన్యంపై గతంలో చేసిన వ్యాఖ్యలపై విచారణ
- "ఆర్మీని కించపరచొద్దు" అంటూ రాహుల్‌కు హైకోర్టు హితవు
- వాక్ స్వాతంత్ర్యానికి హద్దులున్నాయని వ్యాఖ్య



## ఇంతమంది వస్తారని ఊహించలేదు

- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి, పలువురికి గాయాలు
- ఊహించనంత జనం వచ్చారన్న సీఎం సిద్ధరామయ్య



బెంగళూరులో బుధవారం ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని తాము ఊహించలేకపోయామని ఆయన విచారం వ్యక్తం చేశారు.విలేకరులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, "ఈ దుర్ఘటన మా విజయోత్సాహాన్ని నీరుగార్చింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని అన్నారు

## న్యాయవ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి

- జస్టిస్ వర్మ ఇంట్లో నగదు ఘటన: సీజేఐ గవాయ్ తీవ్ర ఆందోళన
- యూకే సుప్రీంకోర్టులో సీజేఐ బీఆర్ గవాయ్ ప్రసంగం
- జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై సీజేఐ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నగదు స్వాధీనమైనట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, న్యాయవ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన వంటివి ప్రజా విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మొత్తం న్యాయ వ్యవస్థ విశ్వసనీయతకే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.యునైటెడ్ కింగ్‌డమ్ సుప్రీంకోర్టులో 'న్యాయవ్యవస్థ చట్టబద్ధత, ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జస్టిస్ గవాయ్ ప్రసంగించారు. "ఏ పటిష్టమైన వ్యవస్థలోనైనా దుష్ప్రవర్తన సమస్యలు తలెత్తవచ్చు. విచారకరంగా, న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఘటనలు వెలుగుచూశాయి. ఇవి ప్రజల విశ్వాసంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి, వ్యవస్థ సమగ్రతపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయి" అని ఆయన అన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి వేగవంతమైన, నిర్ణయాత్మకమైన, పారదర్శకమైన చర్యలు అవసరమని, తద్వారానే కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి పొందగలమని అభిప్రాయపడ్డారు.ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాలకు కొలీజియం వ్యవస్థనే సీజేఐ సమర్థించారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసేలా ఏ పరిష్కారమైనా ఉండకూడదని, న్యాయమూర్తులు బాహ్య నియంత్రణల నుంచి విముక్తులై ఉండాలని స్పష్టం చేశారు. కార్యనిర్వాహక వర్గం గతంలో సీనియారిటీని పక్కనపెట్టి సీజేఐలను నియమించిన సందర్భాలను



ఆయన గుర్తుచేశారు.పదవీ విరమణ తర్వాత న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు చేపట్టడంపైనా జస్టిస్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# బడిబాట'కు సన్నద్ధమైన విద్యాశాఖ




బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది (ఫైల్ ఫోటో)

**- జూన్ 6 నుండి 19 వరకు వివిధ కార్యక్రమాలు**

**- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపే లక్ష్యం**

పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, జూన్ 04:చదువుకు దూరమైన పిల్లలను బడుల్లో చేర్పించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు విద్యాశాఖ సన్నద్ధమవుతుంది .మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు పెద్దగా లేకపోయినా జిల్లా కేంద్రం దగ్గర కావడంతో అక్కడి ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ ప్రమాదంలో పడింది. ఈ క్రమంలో సర్కారు పాఠశాలలో కాపాడుకోవడం విద్యాశాఖకు కత్తి మీద సామల మారింది అందుకని పాఠశాలకు విద్యార్థులను ఆకర్షించుకోవడం కోసం ప్రభుత్వం ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా ఈ ఏడాది జూన్ 6 నుంచి 19 వరకు రోజుకో కార్యక్రమంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కలవనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన, మధ్యాహ్న భోజనం ,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ తదితర సౌకర్యాలను వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని అవగాహన కల్పించనున్నారు. ఉపాధ్యాయులు ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మధ్యలో చదువు మానేసిన వారిని, బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. దీంతోపాటు ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఐదు రోజుల పాటు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులను సైతం ప్రభుత్వం నిర్వహించింది.

### బడిబాట కొన్నేళ్లుగా చేపడుతున్నా....

గత కొన్నేళ్లుగా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమం చేపడుతున్నా సత్ఫలితాలు రావడం లేదనే భావనను పలువురు వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సమన్వయంతో పాఠశాలలను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు . ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పిస్తున్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి వీటిని సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ద్వారా ప్రచారం కల్పించనున్నారు.

### బడి బయట ఉన్న పిల్లలు...

బడిబాటలో భాగంగా బాల కార్మికులు బడి బయట ఉన్న పిల్లలు అనాథలు అంగన్వాడీ చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమాలు చేపట్టనున్నారు. మండల కేంద్రము నుండి చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలకు మార్పు జరిగేటప్పుడు ప్రైవేటుకు వెళ్లకుండా చూసుకోవడం . గతంలో డ్రాప్ అవుట్ అయిన వారిని తిరిగి చేర్చుకోవడం, ఆదర్శ పాఠశాలల ఏర్పాటుతో వాటిపై ప్రత్యేక చర్యలు చేపట్టడం తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

### రోజువారి కార్యక్రమాల వివరాలు...

బడిబాట కార్యక్రమాల్లో భాగంగా జూన్ 6న గ్రామసభలు నిర్వహించాలి. 7న ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించాలి. 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేపట్టాలి. డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై 11వ తేదీన సమీక్షించుకోవాలి. 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించుకోవాలి. అదే రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేయాలి.

### 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాలల సభ నిర్వహించాలి. 16వ తేదీన ఫౌండేషనల్....

లిటరీస్ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ (ఎల్.ఐ.పి) దినోత్సవం జరుపుకోవాలి. 17వ తేదీన విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించుకోవాలి. 18వ తేదీన తరగతి గదిలో డిజిటలీకరణ పై అవగాహన కల్పించాలి. మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించాలి. 19వ తేదీన బడిబాట కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలి.

### బడిబాట ను పకడ్బందీగా నిర్వహిస్తాం: ఎంఈఓ నకిరేకంటి రవి



బడిబాట కార్యక్రమం ఈనెల 6 నుంచి పకడ్బందీగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాం. ప్రతి గ్రామానికి ఉపాధ్యాయులు వెళ్లి బడి మానేసిన , బాల కార్మికులను గుర్తించి తిరిగి వారిని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటారు. పాఠశాలల్లోని సౌకర్యాలు, విద్యా విధానంపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తాము .ఈనెల 19 వరకు చేపట్టాల్సిన బడిబాట కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసేలా అన్ని విధాల కృషి చేస్తున్నాం.

## 5000 మంది ఉపాధ్యాయులు తో ప్రత్యేక యోగా కార్యక్రమం



కాకినాడ, జూన్ 4): జూన్ 7న కాకినాడ 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలో మీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల మంది ఉపాధ్యాయు లతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7 వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల మంది ఉపాధ్యాయులతో కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలె త్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7, శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. . అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈనెల 7వ తేదీన సూర్య కళామందిర్ లో 200 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో 300 మందితో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ లాలూ నాయక్**

**- రెండవ రోజు 146 దరఖాస్తులు**

పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, జూన్ 04:భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు రెండవ రోజైన బుధవారం మండల పరిధిలోని అనాజిపురం, లింగాల గ్రామాలలో తహసిల్దార్ లాలూ నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, ప్రజలు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. తహశీల్దార్ మాట్లాడుతూ అనాజిపురం గ్రామంలో మొత్తం 70 దరఖాస్తులు అందగా వాటిలో సర్వేనెంబర్ తప్పినవి 15, సాదా పేపర్ అప్లికేషన్లు 53, డీఎస్ పెండింగ్ 01, మ్యుటేషన్ పెండింగ్ 01, వర్గీకరణ 01 దరఖాస్తులు అందాయని అదేవిధంగా లింగాల గ్రామంలో మొత్తం 76 దరఖాస్తులు స్వీకరించామని వాటిలో సర్వే నంబర్లు తప్పినవి 47, సాదా పేపర్ దరఖాస్తులు 23, పరిధి దిద్దుబాటు 04, డీఎస్ పెండింగ్ 01, మ్యుటేషన్ పెండింగ్ 01 కి సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని వీటన్నిటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు సదస్సులు జరిగే గ్రామాలు...**



మండల పరిధిలోని పొట్టపహాడ్, మహమ్మదాపురం గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులు జరుగుతాయి.

## సైకో విమోచన దినోత్సవం అని ప్రజలు బుద్ధి చెబితే,వెన్నుపోటు దినం పేరుతో డ్రామాలా....

బాపట్ల )ప్రజా సమస్యలపై పోరాడాలనుకుంటే దమ్ముగా అసెంబ్లీకి రా జగన్మోహన్ రెడ్డి,ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తే సరైన పాలన చేయకుండా మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ఎక్కడ నాశనం చేస్తారో అని ప్రజలు ఆలోచించి సైకోని తరిమేయాలనే ఓటు అనే ఆయుధంతో తరిమి,సైకో విమోచన దినోత్సవం జరుపుకుంటున్నారు...వారంలో సిపిఎస్ రద్దు అనిఉద్యోగులను, మెగా డీఎస్సీ,పోలీస్ కానిస్టేబుల్ భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారు, ప్రత్యేక హోదా పేరుతో మీరు చేసిన డ్రామాలు .. మద్యం మీద వేలకోట్ల దోచుకున్న తీరు ప్రతి ఒక్కటే ప్రజలు పరిశీలించారు .... అన్నా క్యాంటీన్లు,ప్రజావేదికను నిర్వీర్యం చేసిన ఘనత తమరుదే జగన్మోహన్ రెడ్డి, కరెంటు చార్జీలు ఏడుసార్లు పెంచిన ఘనత తమ ప్రభుత్వంలో జరిగిన దాన్ని ప్రజలు ఎలా మర్చిపోయారు అనుకున్నారు జగన్మోహన్ రెడ్డి గారు, బూతుల మంత్రులతో గంట అరగంట మంత్రులతో ఆడవాళ్లపై వారి కుటుంబ సభ్యులను అవమానించి అసెంబ్లీలో అవహేళనగా మాట్లాడిన పాలన మీది,నిజంగా నిస్వార్ధంగా రాజకీయం చేసే ఉద్దేశం ఉంటే తల్లి,చెల్లెలిపై ఇచ్చిన ఆస్తులపైన మీరు చేస్తున్న రాజకీయం ప్రజల గమనించటం లేదనుకుంటారా, ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి బాబాయి హత్య కేసు ఏమి చేశావు, ఏమి చెయ్యరు ఎందుకంటే చేపించినది, కర్త, కర్మ ఎవరు అనేది రాష్ట్ర ప్రజల మొత్తానికి తెలుసు, శవ రాజకీయాలు చేయడంలో మీకు మీరే సాటి జగన్మోహన్ రెడ్డి గారు, ఐదు సంవత్సరాల కాలంలో నేను ఈ అభివృద్ధి చేశాను ఈ పరిశ్రమలు తెచ్చాను అని చెప్పుకునే స్థితిలో మీరు ఉన్నారా, ఇచ్చిన మాట ప్రకారం మా కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పెంపు, మూడు ఉచిత సిలిండర్లో, మెగా డీఎస్సీ, రహదారుల నిర్మాణం, మినీ గోకుల షెడ్లు,కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, రాజధాని నిర్మాణం, పోలవరం 2027 లో పూర్తి చేయటం కొరకు శరవేగంగా పనులు జరపటం , ప్రముఖ పరిశ్రమలు ఎన్ని వస్తున్నాయి ఇంకా రప్పించడం కోసం చేస్తున్న కృషి అనేది నీ కళ్ళకే కనబడుతున్నాయి, బహుశా నీకు కనబడేమో,ఎందుకంటే ప్రజల సమస్యల కంటే కూడా బెంగుళూరు ప్యాలెస్ లో గడపటం తమరికి ఇష్టం కదా, మా కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని మీకు కూడా అర్థమయ్యే, ఇక్కడ సమస్యలు లేవు అని బెంగళూరులో

# పీహెచ్ డీ డాక్టరేట్ పట్టా పొందిన బొడ్డుపల్లి మహేందర్




పెన్ పహాడ్/ ప్రజా ముచ్చట, జూన్ 4: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సైదులు కమలమ్మల చిన్న కుమారుడు బొడ్డుపల్లి మహేందర్ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలో పీహెచ్ డి పూర్తి చేసి మంగళవారం నిర్వహించిన ఆ విశ్వ విద్యాలయ 13వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పిహెచ్ డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ యూనివర్సిటీ రీచర్చ్ ఎండో డెవలప్మెంట్ ఫెలో డాక్టర్. శోభారాణి ఆధ్వర్యంలో ఫార్మా కాలేజీ విభాగంలో ఎవల్యూయేషన్ ఆఫ్ హెపటో ప్రొటెక్టివ్ యాక్టివిటీ ఆఫ్ ఆన్ ఐక్య ఫ్లోరిడ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్ ఇన్ డ్రగ్ అండ్ ఆల్కహాల్ ఇండ్యూ సీడ్ ఎనిమల్ మోడల్స్ (ఆన్ ఐక్య ఫ్లోరిడ్ అనే ఇండియన్ మెడిసినల్ ప్లాంట్ కాలేయానికి రక్షణ కల్పించే సామర్థ్యం కలిగి ఉందా అని, మందులు మరియు మద్యం ద్వారా కాలేయానికి కలిగే నష్టం నుండి రక్షించడంలో ఇది ఎంతవరకు ఉపయోగకరంగా ఉంటుందో తెలుసుకునే పరిశోధనలో పీహెచ్డీ పట్టా అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామ, మండలంలోని స్నేహితులు, బంధువులు వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు...

## గ్రామ ప్రజలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర శుభాకాంక్షలు..



వేములపల్లి, ప్రజా ముచ్చట: మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ జాతర మహోత్సవ మహోత్సవానికి విచ్చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మండల, గ్రామ ప్రజలకు భక్తులకు శ్రేయోభిలాషులకు నాయకులకు కార్యకర్తలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర శుభాకాంక్షలు. వేద పండితులచే జరగబోవు జాతర మహోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ఆశీస్సులు పొందాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుకట్టి. మోహన్ రావు - సంపూర్ణ దంపతులు కోరారు.

# ‘దేశాభివృద్ధి’ అంటే జిడిపి వృద్ధి మాత్రమేనా?

లాభార్జనే లక్ష్యంగా పరిగణించే పెట్టుబడిదారులు ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఒకానొక దేశం అభివృద్ధి చెందిందా లేదా అన్నదానికి ఆ దేశం దగ్గర ఎంత బంగారం లేదా వెండి వంటి విలువైన లోహాలు ఉన్నాయి అన్నది కొలమానంగా ఉంటుంది. ఒక దేశం ఎంతగా అభివృద్ధి చెందుతోంది అన్నదానికి ఆ దేశం ఆ విలువైన లోహాల నిల్వలను ఎంత మేరకు పెంచుకోగలిగింది అన్నది కొలమానంగా చూసేవారు. ఒక దేశం దగ్గర బంగారం, వెండి నిల్వలు పెరగాలంటే ఆ దేశం ఇతర దేశాలతో చేసే వ్యాపారంలో మిగులు ఉండాలి. అంటే దిగుమతుల విలువ కన్నా ఎగుమతుల విలువ ఎక్కువగా ఉండాలి. ఆ విధంగా వ్యాపారంలో ఏర్పడిన మిగులుకు సమానమైన విలువ ఉన్న బంగారాన్ని దిగుమతి చేసుకునేది ఆ దేశం. దాని వలన తన దగ్గర బంగారం నిల్వలు పెరిగేవి. భారత దేశాన్ని పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఇటువంటి దృక్పథాన్నే కలిగివుండేది.ఆడం స్మిత్ ఈ దృక్పథాన్ని గట్టిగా తూర్పారబట్టాడు. తన ప్రసిద్ధ గ్రంథం "ది వెల్త్ ఆఫ్ నేషన్స్" (దేశాల సంపద)లో ఒక దేశం వద్ద ఎంత బంగారం నిల్వ ఉంది అన్నది ఆ దేశ సంపదకు కొలమానంగా చూడడం సరైనది కాదని, ఆ దేశంలో సంపదను ఉత్పత్తి చేసే యంత్రాలు, ముడిసరుకులు వంటివి (కేపిటల్ స్టాక్) ఎంత ఉందన్నదే ఆ దేశ సంపదకు అసలైన కొలమానం అని ఆడం స్మిత్ ప్రతిపాదించాడు. ఆ సంపద ఎటువంటి ఆటంకాలూ లేకుండా అభివృద్ధి చెందాలంటే ఆ దేశం పెట్టుబడుల మీద, మార్కెట్ మీద ఎటువంటి ఆంక్షలూ లేని ‘స్వేచ్ఛాయుత పోటీ’ వాతావరణాన్ని నెలకొల్పాలని అతడు సూత్రీకరించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ తదితర గుత్త సంస్థలు రాజ్యం మీద చెలాయిస్తున్న పెత్తనం వంటివి కొనసాగకుండా చూస్తేనే స్వేచ్ఛాయుత పోటీ వాతావరణం ఏర్పడగలదని చెప్పాడు.అంతవరకూ ఉన్న దృక్పథానికి పూర్తి భిన్నంగా ఆడం స్మిత్ అవగాహన ఉంది. కాని ఇక్కడ ప్రత్యేకంగా కొట్టవచ్చినట్టు కనిపించేదేమంటే ఆడం స్మిత్ కూడా "దేశం" మీదే దృష్టిని కేంద్రీకరించాడు తప్ప "ప్రజల" మీద కాదు. బంగారం, వెండి మాత్రమే సంపదగా భావించే బదులు మొత్తం కేపిటల్ స్టాక్ అంతటినీ సంపదగా చూడాలని చెప్పాడే కాని అసలు ఎవరి సంపద గురించి మాట్లాడుతున్నామో వారిని (ప్రజలను) పరిగణనలోకి తీసుకోనేలేదు. 17వ శతాబ్దంలో యూరప్ ఖండంలో అప్పటి వరకూ ఎడతెగకుండా సాగుతున్న యుద్ధాలకు ముగింపు పలుకుతూ ఆ యా దేశాల సరిహద్దులను నిర్ణయించుకోడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నారు (వెస్ట్ ఫాలియన్ ట్రీటీస్). అప్పటికి యూరప్‌లో బూర్జువా జాతీయవాదం ప్రబలంగా ఉండేది. అది బాగా ముదిరి 1930వ దశకం నాటికి ఫాసిజం రూపం తీసుకుంది. ఆ విషయాన్ని పక్కన పెడితే బూర్జువా దృక్పథంలో మొదటి నుంచీ దేశం అంటే ప్రజలతో నిమిత్తం లేకుండా వారికన్నా ఉన్నతంగా ఉండే ఒక అస్తిత్వం అన్న భావన కొనసాగుతోంది.ఇక్కడ దేశం అనేది ప్రజలకన్నా ఉన్నతమైనది అంటూనే మరోవైపు జాతీయ





ప్రయోజనాలు లేదా దేశ ప్రయోజనాలు అంటే మాత్రం ఆ దేశంలో ఉండే బూర్జువా వర్గపు ప్రయోజనాలుగానే గుర్తించడం జరుగుతోంది. వ్యాపారమే ప్రధాన లాభార్జన మార్గంగా ఉన్న కాలంలో వారి ప్రయోజనాలే దేశానికి అత్యున్నత ప్రయోజనాలుగా గుర్తించే పరిస్థితి ఉండేది. ఆడం స్మిత్ సూత్రీకరణతో దేశ ప్రయోజనాలు లేదా జాతీయ ప్రయోజనాలు అంటే వస్తూత్పత్తి చేసే పారిశ్రామికవేత్తల ప్రయోజనాలే అన్న దృక్పథం వచ్చింది. ఈ మార్పు వచ్చినప్పటికీ, జాతీయ ప్రయోజనాలు అంటే ప్రజల ప్రయోజనాలు కావని, ప్రజలకన్నా ఉన్నతమైన స్థాయిలో ఉండే ప్రయోజనాలు అని తొలి నుండి ఉన్న అవగాహన మాత్రం కొనసాగింది.డేవిడ్ రికార్డో కూడా ఆడం స్మిత్ మాదిరిగానే అభివృద్ధి అంటే దేశంలో పెట్టుబడుల అభివృద్ధి అని భావించాడు. ఐతే దేశంలో పెట్టుబడుల వృద్ధి ఎప్పుడైతే ఇక పెరగకుండా నిలిచిపోతుందో అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ఇక కదలిక కోల్పోయి నిశ్చలమైపోతుందని భయపడ్డాడు. ఈ విషయంలో జేమ్స్ స్టువార్ట్ మిల్ మాత్రం నిశ్చయంగా ఒక మినహాయింపు అనే చెప్పాలి. ఒక దేశం ఆర్థిక వ్యవస్థ నిశ్చలమైనంత మాత్రాన భయపడనవసరం లేదని, అటువంటి నిశ్చల స్థితిలో కార్మికులు గనుక మెరుగైన ఆదాయాలను అంతకు మునుపటికన్నా (పెట్టుబడి వృద్ధి చెందుతున్నప్పటి కన్నా) పొందగలుగుతూ వుంటే ఏ ఇబ్బందీ ఉండదని అతడు చెప్పాడు. తన పూర్వపు ఆర్థికవేత్తలు ఆడం స్మిత్, రికార్డోలకు భిన్నంగా మిల్ పెట్టుబడుల వృద్ధి కన్నా కార్మికుల ప్రయోజనాలకే పెద్ద పీట వేశాడు. ఐతే మామూలుగా సాంప్రదాయ పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్ధించే మిల్ ఈ విధంగా ఒక విధమైన సోషలిస్టు ఆలోచన వైపు మొగ్గడం వెనుక అతడి భార్య హారియట్ ప్రభావం ఉంది.కేవలం పెట్టుబడుల వృద్ధికే పెద్ద పీట వేసినందుకు, శ్రామిక వర్గ సంక్షేమాన్ని విస్మరించినందుకు ఆడం స్మిత్‌ను, రికార్డోను మనం మరీ అంతగా విమర్శించనక్కరలేదు. నిజానికి వారిద్దరికీ కార్మికుల పట్ల సానుభూతి వుంది. ఐతే కార్మికుల భౌతిక జీవన స్థితిగతులు మెరుగుపడితే వారు మరింత ఎక్కువ సంతానాన్ని కని వృద్ధి చేయగలరని వారు తలిచారు (మాల్థూస్ జనాభా సిద్ధాంతం). నిజ వేతనాలు ఒకానొక స్థాయిని దాటి పెరిగితే అప్పుడు పని చేసే కార్మికుల సంఖ్య కూడా ఆ మేరకు పెరుగుతుంది అనుకున్నారు. వేతనాలు పెరగాలంటే కార్మికులు ఇంకా బాగా పని చేయాలని, అప్పుడు సంపద పెరిగి దానితోబాటు కార్మికుల ఆదాయాలు కూడా పెరుగుతాయని వారనుకున్నారు. ఆ విధంగా కార్మికుల జీవితాలు మెరుగుపడడం అనేది ఆ కార్మికుల చేతుల్లోనే ఉందని వారు తలిచారు. కార్మికులు మరింత మెరుగైన ఆదాయాలను పొందగలగాలంటే, తమ స్థితిగతులను మెరుగు పరుచుకోవాలంటే వారు తమ సంతానాన్ని పరిమితం చేసుకోవడం, తమ అలవాట్లను నియంత్రించుకోవడం వంటివి చేయాలని చెప్పారు. ఒక దేశం అనుసరించే విధానం ప్రధానంగా పెట్టుబడుల వృద్ధి పైనే దృష్టి సారించాలి గనుక కార్మికుల సంక్షేమం విషయంలో ఆ విధానం చేయగలిగిందేమీ ఉండదని, పెరిగిన సంపదలో కార్మికుల వాటా పెరగాలంటే ఆ కార్మికులు తమ జీవన శైలిని తగు విధంగా మార్చుకోవలసి వుంటుందని వారు తెలిపారు. పెట్టుబడిదారీ దశ తొలి కాలపు ఆర్థికవేత్తలుగా ఆడం స్మిత్, రికార్డోల వైఖరిని మనం అర్థం చేసుకోవచ్చు. కాని తదనంతర కాలపు ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తల విషయంలో మాత్రం కాదు. ఎందుకంటే కార్మికుల ఆదాయాలు పెరిగితే వారు మరింతమంది సంతానాన్ని కంటారన్న మాల్థూస్ జనాభా సిద్ధాంతం శుద్ధ తప్పు అని ఎప్పుడో తేలిపోయింది (అత్యంత పేద దేశాల్లో జనాభా ఎక్కువగా ఉంది. సంపన్న దేశాల జనాభా తక్కువగా ఉంది. మన దేశంలో కూడా సాపేక్షంగా ఆర్థికంగా ముందున్న దక్షిణాది జనాభా వృద్ధి కన్నా ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా వృద్ధి రేటు ఎక్కువగా ఉంది). మాల్థూస్ సిద్ధాంతం మానవ జాతికే అవమానకరమైన సిద్ధాంతం అని మార్క్స్ విమర్శించాడు. ఐనప్పటికీ, ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తలు (అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ సమర్ధకులు) నేటి కాలంలో కూడా ఒకానొక దేశం పురోగతికి సూచికగా ఆ దేశపు జిడిపినే లెక్కలోకి తీసుకుంటారు. ఆ జిడిపి వృద్ధి సాధించాలంటే పెట్టుబడిదారులు వృద్ధి సాధించడమే కీలకం కనుక ఆ పెట్టుబడిదారులను సంతృప్తిపరుస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఒక ప్రత్యేకమైన వ్యక్తులుగా వారిని ఆరాధిస్తారు.కార్మికుల అలవాట్లు, జీవనశైలి మారితే తప్ప వారి జీవితాలు మెరుగుపడవు అని స్మిత్, రికార్డో ఆనాడు భావించి వుండొచ్చు (వారి అభిప్రాయం సరైనది కాదు. అది వేరే సంగతి), కాని నేటి కాలపు ఆర్థికవేత్తలు కూడా పెట్టుబడిదారీ వర్గ ఆరాధకులుగా ఉండడం అనేది కేవలం ఒక సైద్ధాంతిక పక్షపాత ధోరణి వల్లనే.ఈ విధమైన పక్షపాతం తాజాగా నీతి ఆయోగ్ సి.ఇ.ఓ చేసిన ప్రకటనలో వ్యక్తం అయింది. నేటికి మన దేశం ప్రపంచంలోనే నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని అతడు ప్రకటించాడు. జిడిపి సైజును బట్టి చూస్తే మనం తాజాగా జపాన్ ను దాటి 4 ట్రిలియన్ల డాలర్లకు చేరుకున్నాం అని తెలిపాడు. నీతి ఆయోగ్ సి.ఇ.ఓ ఏదో యథాలాపంగా చెప్పిన మాటలు కావివి. దీనిని ఒక గొప్ప విజయంగా ప్రత్యేకంగా నొక్కి చెప్పాలని అతడు అనుకున్నాడు. ఈ అభివృద్ధిని భారతదేశం లోని బడా కార్పొరేట్ల మూక యావత్తూ శ్లాఘించింది. ఆ సి.ఇ.ఓ మన జిడిపి జపాన్‌ను దాటిపోయిందని చెప్పాడే కాని మన దేశ జనాభా జపాన్ జనాభా కన్నా పది రెట్లకు పైనే ఉంటుందన్న వాస్తవాన్ని మాత్రం చెప్పలేదు. మోడీ ఆ మధ్య భారతదేశ జిడిపి త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందని ప్రకటించాడు. దానికి అనుగుణంగానే ఇతగాడు ఈ కాకి కూతలు కూస్తున్నాడు.సంపన్న పెట్టుబడిదారీ దేశాల జిడిపి లతో పోల్చి మన జిడిపిని మాత్రమే చూసినప్పుడు దానికి ఏ ప్రయోజనమూ ఉండదు. జిడిపి వృద్ధిపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించడం అనేదే ఒక తప్పుడు దృక్పథం. మళ్ళీ అది మనల్ని కాలం చెల్లిన మాల్థూస్ సిద్ధాంతం వైపు తీసుకుపోతుంది. అంతేకాదు. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి దృక్పథానికి స్థానం లేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో కీలకమైనది ప్రజల జీవన పరిస్థితులు. వారి జీవన స్థితిగతుల్లో ఎంత మెరుగుదల వచ్చిందో కొలిచేదే నిజమైన వృద్ధి.ఈ ‘జిడిపి ఆరాధన’ అనేది మన జాతీయోద్యమ కాలపు దృక్పథానికి పూర్తిగా భిన్నం. జపాన్‌ను మించి మన జిడిపి ఉందని సంబరాలు చేసుకోవడం అంటే జపాన్‌ను, ఇండియాను వాటి వాటి ప్రజానీకంతో సంబంధం లేని, ప్రజల కన్నా ఉన్నతంగా ఉండే "జాతీయ" భావనను భుజాన మోయడమే. ఈ "గొప్ప" విజయానికి, ప్రజల జీవన పరిస్థితులకి ఏమాత్రమూ సంబంధం లేదు. కాని ఆనాడు జాతీయోద్యమం దేశ విముక్తి అంటే బ్రిటిష్ వలస పాలన నుండి దేశ ప్రజల విముక్తి అని భావించింది. కేవలం కొద్దిమంది పెట్టుబడిదారుల విముక్తి అని స్వాతంత్ర్య పోరాట యోధులు భావించలేదు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయినా, ప్రజల స్థితిగతులు మాత్రం అప్పటి లాగానే ఉన్నాయి. 127 ప్రపంచ దేశాలకు గాను భారతదేశం ఆకలి సూచికలో 105వ స్థానంలో ఉంది. ఈ విషయంలో సిగ్గు పడవలసింది పోయి మోడీ ప్రభుత్వం జిడిపి వృద్ధి గురించి కాకి కూతలు కూస్తోంది.

# మేఘా పై నిషేధమా?

‘మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి’ అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి.అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సుల్లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి ‘మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని’ అంది. ‘పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది’. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహాయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ‘ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్’ అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. ‘పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని’ ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. ‘ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘించిందని’ ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సుల్లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి ‘మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని’ అంది. ‘పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది’. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహాయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ‘ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్’ అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. ‘పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని’ ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. ‘ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘించిందని’ ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు.

# లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా..


ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ ‘పెపె’ ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టొపోలన్స్కీ గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. సంవత్సరాల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవించాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు.ఉరుగ్వే లోని మాంటెవిడియోలో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్ళది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టుకున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు.యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాద-మితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వ ఏట ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్-టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం.తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగు సార్లు పట్టుబడ్డాడు. ఆరు సార్లు తూటాలు శరీరం లోంచి దూసుకుపోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించుకున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వే లోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన 14 సంవత్సరాల జైలు జీవితంలో పదేళ్ళ పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులందరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బైట పడ్డాడు.విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994 లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు.2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో 90 శాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. "రాజకీయవేత్తలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు" అని చెప్పేవాడు.2010-15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బైట పడ్డారు. పేదరికపు రేటు 7 శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జిడిపి సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదకద్రవ్య వ్యాపారులకు కళ్ళెం వేశాడు.నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టుబడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయతత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. "ఇంకా ఇంకా ఎక్కువ



సంపాదించాలనుకున ్టవారే నిజమైన పేదవాళ్ళు" అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచం లోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయో మాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది.ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండం లోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తి నిచ్చాడు2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024

# విద్వేష రాజకీయాలకు 'నో' చెబుదాం....

ప్రస్తుతం మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా క్యాబినెట్ హోదాలో ఉన్న సీనియర్ బిజెపి నాయకుడు విజరు షా మీడియాలో పతాక శీర్షికలకెక్కారు. అదేదో గొప్ప పని చేసినందుకు కాదు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు. ఆ వ్యాఖ్యలపై దేశమంతటా దుమారం రేగింది. విజరుషా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అతడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ కూడా వచ్చింది. చివరికి హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా స్పందించాయి. కాని బిజెపి ప్రభుత్వం మాత్రం విజరుషాను వెనకేసుకొస్తూనే వుంది. అంటే రాజ్యాంగ వ్యవస్థల్ని సైతం ధిక్కరించి తమ విద్వేష రాజకీయాలను ప్రచారం చేయడానికి తయారౌతున్నారు! రాజ్యాంగ బద్ధంగా నిర్వహించవలసిన పదవుల్ని సైతం దుర్వినియోగ పరుస్తున్నారు. ఈ విజరు షా ఈ విధంగా అసభ్యకర, విద్వేషపూరిత వ్యాఖ్యలు బహిరంగంగా చేయడం ఇదేమీ మొదటిసారి కాదు. బహుశా పత్రికల్లో తన పేరు రావాలంటే ఇటువంటి అసహ్యకరమైన పనులను మళ్ళీ మళ్ళీ చేయడమే మార్గం అని అతగాడు భావిస్తున్నట్టుంది. దాదాపు పదేళ్ళ క్రితం, విజరు షా రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నాడు. అప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భార్యపై ఒక బహిరంగ వేదిక పైనుండి అతడి సమక్షం లోనే అసభ్యకరంగా వ్యాఖ్యలు చేశాడీ విజరు షా. దానిని ప్రజానీకం తీవ్రంగా విమర్శించింది. ఆ తర్వాత తాను అలాంటి వ్యాఖ్య చేసినందుకు "పది సార్లు" క్షమాపణ కోరినట్టు విజరు షా ప్రకటించుకున్నారు. చివరికి అతడు మంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఐతే నాలుగు నెలలు తిరగకుండానే అతడిని మళ్ళీ క్యాబినెట్ మంత్రిగా నియమించారు! 2020లో విజరు షా అటవీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు "షేరిని" అనే హిందీ సినిమా చిత్రీకరణ బాల్‌ఘాట్ వద్ద జరుగుతున్నప్పుడు అందులో నటిస్తున్న విద్యా బాలన్‌ను డిన్నర్‌కు ఆహ్వానించాడు. ఆమె ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. దాంతో ఆ సినిమా షూటింగ్ ని ఆపేయించాడీ షా. ఇంకొక సందర్భంలో రాట్లం అనేఊరులో ఒక స్కూలులో జరుగుతున్న కార్యక్రమానికి ఇతడిని ముఖ్య అతిథిగా పిలిచారు. ఆ కార్యక్రమంలో ఆడపిల్లలకు టి-షర్ట్ లను పంపిణీ చేస్తున్నారు. ఆ సందర్భంలో షా చాలా అనుచితమైన రీతిలో "వాళ్ళకి రెండేసి టి-షర్టులివ్వండి. వాళ్ళు లోదుస్తులేం వేసుకుంటారో ఎవరికి తెలుసు?" అంటూ వ్యాఖ్యానించాడు! అతడి అసభ్యకర వ్యాఖ్యలను చివరికి స్కూలు పిల్లలు కూడా లక్ష్యం అయ్యారు. 2018లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఏవో నాలుగు మంచి




మాటలు చెప్పి పోకుండా, "ఇప్పుడు గనుక మీరు చప్పట్లు కొట్టకపోతే వచ్చే జన్మలో మీరు ఇంటింటికీ చప్పట్లు కొట్టుకుంటూ తిరిగే వారిగా పుడతారు" అంటూ మాట్లాడారు. ఉపాధ్యాయులను అవమానపరచడమే కాదు, ట్రాన్స్‌జెండర్లను కూడా అవహేళన చేసే విధంగా మాట్లాడారు. 2022లో ఒక ఉపన్యాసంలో రాహుల్ గాంధీ గురించి ప్రస్తావిస్తూ అతడు బ్రహ్మచారిగా ఉండడానికి కారణం అతడికి 'మగతనం' లేకపోవడమే అంటూ చాలా నీచంగా మాట్లాడాడు. ఇప్పుడు తాజాగా కల్నల్ ఖురేషీ గురించి మాట్లాడుతూ ఆమె పాకిస్తాన్‌లో ప్రవేశించి ఉగ్రవాదులను "బట్టలూడదీసి నిలబెట్టిందంటూ" మాట్లాడాడు. అతగాడి వ్యాఖ్యల్లో అంతర్లీనంగా పదే పదే వ్యక్తమైన 'సెక్సిస్ట్' ధోరణి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఐనప్పటికీ, అతడితోపాటు ఆ బహిరంగ వేదికపై ఉన్న బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి ఉషా ఠాకూర్‌కు మాత్రం అతడి మాటల్లో అభ్యంతరకరమైనవేవీ తోచినట్టు లేదు. ఆమె ఆ వ్యాఖ్యలకు స్టేజి పైనే పగలబడి నవ్వారు. ఇంతవరకూ పేర్కొన్న సందర్భాలను చూస్తే వాటిలో మదం, విద్వేషం, అధికార దుర్వినియోగం వ్యక్తం అవుతున్నాయి. ఇదొక ఆందోళనకరమైన ధోరణి. పదే పదే విజరు షా ఈ విధంగా వ్యవహరించడం, అతడి సిగ్గుమాలిన ధోరణిని అతడి పార్టీ ప్రశ్నించకపోవడం దీర్ఘ కాలంగా కొనసాగుతోంది. ఆర్మీ ఆఫీసర్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పకుండా అందరూ ఖండించి తీరాల్సిందే. కాని అంతటితోటే ఆగిపోతే మనకు బిజెపిలో లోతుగా వేళ్ళూనుకుని వున్న మనువాద, మహిళా-వ్యతిరేక ధోరణి కనిపించదు. విజరు షా ఒక్కడిలోనే ఈ ధోరణి కనిపిస్తోందనుకోకూడదు. అతడు బిజెపి వాస్తవ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. అందుకే ఒక్క ఉమాభారతి తప్ప బిజెపి లోని ఏ ఇతర మహిళా నేతా అతడి వ్యాఖ్యలను ఖండించలేదు. నిజానికి ఉషా ఠాకూర్‌తో సహా చాలా మంది మహిళా నేతలు, మంత్రులు విజరు షా ను సమర్థిస్తూ మాట్లాడారు. వారికెవరికీ అతడి వ్యాఖ్యలు అభ్యంతరకరంగా తోచలేదట! ఉమా భారతి కూడా సాటి మహిళ అయిన సోఫియా ఖురేషీపై వ్యాఖ్యానించినందుకు ఖండించలేదు. సైన్యం గురించి అలా వ్యాఖ్యానించడం తప్పు అని ఆమె భావించారు. ఆమెకున్న అతి జాతీయవాద ధోరణి ప్రకారం సైన్యం అన్ని ఇతర వ్యవస్థలకూ అతీతం. కనుక అటువంటి సైన్యం గురించి తప్పుగా, అవహేళనగా మాట్లాడడం అంటే దేశద్రోహం అవుతుంది. అందుకోసం ఆమె విజరు షా ను ఖండించవలసి వచ్చింది. మానభంగం కేసులో శిక్ష పడిన నేరస్తుడు ఆశారాం బాపు ను వెనకేసుకు వచ్చినవారిలో మొదటి వ్యక్తి ఉమాభారతి అన్న వాస్తవాన్ని మనం మరిచిపోకూడదు. మధ్యప్రదేశ్ బిజెపి శాఖలో మహిళల పరిస్థితి ఏమిటి? సాత్నా జిల్లా బిజెపి అధ్యక్షుడు తనకు అసభ్యకరంగా మెసేజ్‌లు పంపుతున్నాడంటూ ఒక మహిళా నేత ఆరోపించారు. పార్టీ ఆఫీసులో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉందంటూ ఆమె వాపోయారు. సింగ్రౌలీ జిల్లా బిజెపి అధ్యక్షుడు బార్ డాన్సర్లతో అసభ్యకర నృత్యాలు చేస్తున్న వీడియో వైరల్ అయ్యింది. మోహన్ యాదవ్ ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజుల్లోనే అతడు తన ఎదురుగా ఉన్న వ్యక్తి తల్లినీ, అక్కచెల్లెళ్ళనీ ఉద్దేశించి బూతులు తిడుతున్న వీడియో ఒకటి, కాంగ్రెస్ వర్కర్ల చేత "ఆంబోతు పాలు" (ఆవు పాలు కాదు సుమా) తాగిస్తానంటూ సవాలు చేసిన వీడియో మరొకటి వెలుగులోకి వచ్చాయి. ఇదీ బిజెపి సంస్కృతి. తమది సాంస్కృతిక సంస్థ అని ప్రకటించుకునే ఆరెస్సెస్ నుంచి ఎటువంటి సంస్కృతి పుట్టుకొస్తోందో దీనిని బట్టి తేటతెల్లం ఔతోంది. అందుకే ప్రధానమంత్రితో సహా ఏ బిజెపి నాయకులూ విజరు షా వ్యాఖ్యలను ఖండించలేదు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి గాని, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి గాని ఆ వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైనవేవీ కనిపించనేలేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోనేలేదు. "మురికి గుంటల్లో దొర్లేవాడు" అంటూ హైకోర్టు అతడి గురించి అన్నది. అంతేకాక అటువంటి వ్యక్తులు సైన్యానికే గాక దేశ ఐక్యతకు, మత సామరస్యానికి ప్రమాదకారులు అని కూడా అన్నది. అతడిపై దేశద్రోహ నేరం కింద చార్జిషీటు దాఖలు చేయమని పోలీసులను ఆదేశించింది. అది కూడా నాలుగు గంటల్లోపుగా అది జరగాలని ఆ న్యాయమూర్తి ఆదేశించారు. చెప్పిన గడువు లోగా ఎఫ్ఐఆర్ దాఖలు కాకుంటే డిజిపి కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టు పరిగణిస్తామని కూడా హెచ్చరించారు. అయినా సరే రాత్రి 11 గంటల తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదైంది. తీరా ఆ ఎఫ్ఐఆర్ లో ఎక్కడా వాస్తవ సంఘటనను పేర్కొననే లేదు. పైగా విజరు షా పేరు వచ్చిన ప్రతీసారీ దానికి ముందు శ్రీ అని చాలా గౌరవంగా సంబోధించారు. ఈ వైఖరి పట్ల కోర్టు తీవ్రంగా స్పందించింది. ఆ ఎఫ్ఐఆర్ రాసిన తీరు ముద్దాయిని వెనకేసుకు వచ్చేలా ఉందని, కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తోందని కోర్టు మండిపడింది. సుప్రీంకోర్టు కూడా విజరుషా ను మందలించింది. ఉన్నత పదవుల్లో ఉన్నవారు తమ మాటల విలువ ఏమిటో తెలుసుకోవాలని చెప్పింది. ఇప్పుడు షా క్షమాపణ కోరడం కేవలం మొసలి కన్నీళ్ళేనని అన్నది. ఒక సిట్‌ను ఏర్పాటు చేసి మే 28 లోగా నివేదిక తనకు ఇవ్వాలని ఆదేశించింది. ఒక్క విజరు షా యే కాదు, బిజెపిలో ఎవరికీ భారత రాజ్యాంగం పట్ల గౌరవం ఇసుమంత కూడా లేదు. ఇక ప్రజాస్వామ్యం, లౌకికతత్వం గురించి చెప్పనక్కరలేదు. మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవదా ఆపరేషన్ సిందూర్ జయప్రదం అయినందుకు ఉత్సవం జరుపుతూ, "దేశం యావత్తూ మోడీ గారికి వంగి నమస్కరిస్తోంది" అని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా "ఈ దేశమే కాదు, మొత్తం సైనిక దళాలు కూడా మోడీకి వంగి నమస్కరించాలి" అన్నారు. ప్రజాస్వామ్యంలో అందరూ ప్రజలకి వంగి నమస్కరించాలి. కాని బిజెపి పాలనలో మాత్రం ప్రజలే పాలకులకు వంగి నమస్కరించాలన్నమాట. భూస్వామ్య సమాజంలో రాజుకు ప్రజలందరూ సేవకులే అన్న భావన ఉండేది. బిజెపి లో పేరుకుపోయిన ఫ్యూడల్ భావజాలం జగదీష్ దేవదా ప్రకటనల్లో కనిపిస్తోంది. దేశమంతా విజరు షా, జగదీష్ దేవదా ల వ్యాఖ్యలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నా, సైనిక దళాలకు రాజ్యాంగబద్ధంగా అధిపతి అయిన రాష్ట్రపతికి మాత్రం కనీసం చీమ కుట్టినట్టు అయినా లేదు. మన రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఏవీ విజరు షా వ్యాఖ్యల మీద నోరు విప్పే సాహసం చేయలేదు. మళ్ళీ వీళ్ళందరూ సినీ, రాజకీయ జీవితాల్లో హీరోలట! ఇంతగా బరితెగిస్తున్న బిజెపి కి దేశ ప్రజానీకమే తగిన విధంగా బుద్ధి చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కోరుకునేవారు, మనువాదాన్ని భూస్థాపితం చేయగోరేవారు అందరూ నోళ్ళు విప్పాలి.

# బెడిసికొట్టిన మోడియా హడావుడి

భారతీయ మీడియా దాదాపు మోడీయా గా మారిపోయిందన్న విమర్శ చాలా కాలంగా ఉంది కూడా. కీలక అంశాల్లో సైతం వాస్తవాల పరిశీలన, లోతైన అధ్యయనం లేకుండా కేవలం కేంద్ర పాలక పక్షమైన బిజెపి, ఆర్ఎస్ఎస్ లు చేసే ప్రచారాన్ని మోత మోగించడం బడా మీడియాకు పరిపాటిగా మారింది. ప్రధానమంత్రి మోడీ పైన, ఆయన మంత్రివర్గ సహచరుల పైన, ఆయనకు సన్నిహితులైన కార్పొరేట్ అధినేతలపైన వచ్చే ఆరోపణలను ముక్తసరిగా ముగించటం బిజెపి వ్యతిరేక లౌకిక, ప్రాంతీయ పార్టీలకు సంబంధించిన ప్రతి అంశం భూతద్దంలో చెప్పడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో అన్ని వ్యవస్థలను అపహాస్యం చేయడానికి కూడా బడా మీడియా వెనుకాడటం లేదు. కరోనా సమయంలో అయితే ఇది పరాకాష్టకు చేరింది. ప్రభుత్వానికి భజన చేసే మీడియాను నెత్తిన పెట్టుకోవడం ఒకటైతే విమర్శించే వారిని నిర్బంధాలపాలు చేయడం, నిషేధించడం, వేధింపులకు గురిచేయటం నిత్యకృత్యమైంది. న్యూస్ క్లిక్, వైర్ న్యూస్ లతో సహా అనేక ప్రాంతీయ మీడియాలు, నిర్భయంగా పని చేసే సంపాదకులు, జర్నలిస్టులు, రచయితలు, అధ్యాపకులు నిఘా నేత్రానికి అక్రమ కేసులకు గురికావాల్సి వచ్చింది. రాజీవ్ గాంధీ హయాంలో బోఫోర్స్ కుంభకోణం వంటిది వస్తే నెలల తరబడి కథనాలు ఇచ్చిన మీడియా అతని కంపెనీ%ౌ%అక్రమ విద్యుత్ ఒప్పందాల గురించి, అమెరికా సంస్థలు, అధికార వ్యవస్థల వివరాలు బయటపెట్టిన కేసుల లోతుపాతుల్లోకి పోకుండా పైపై వార్తలతో సరిపెట్టింది. అదే ఆంధ్రప్రదేశ్‌కు వస్తే ఇక్కడి వైసిపి, టిడిపి పరస్పరం తిట్టుకోడానికి తప్ప అసలు సమస్య వివరాల్లోకి పోకపోవడం, బలపరిచే మీడియా కూడా అలాగే వ్యవహరించడం చూస్తున్నాం. దేశం, రాష్ట్రాలకు సంబంధించిన ఈ కథలన్నీ అలా ఉంచితే ఇటీవల జరిగిన టెర్రరిస్ట్ హత్యాకాండ, భారత పాకిస్తాన్ సాయుధ సంఘర్షణ, నేపథ్యంలో భారతీయ మీడియా మరీ దారుణంగా తయారైంది. కాల్పుల విరమణ తర్వాత దేశంలోనే కాక అంతర్జాతీయంగా కూడా దాని పాత్రపై వివరమైన అధ్యయనాలు జరుగుతున్నాయి. సంచలన కథనాలు వెలువడుతున్నాయి. యుద్ధం కోసం బులపాటంబాధ్యతా రాహిత్యంతో అవాస్తవాలను, అసత్యాలను ప్రచారంలో పెట్టిన తీరుకు ప్రపంచం విస్తుపోతున్నది. భస్మాసుర హస్తంలా ఇది చివరకు తనను సృష్టించిన నరేంద్ర మోడీ సర్కారుకే ఇరకాటంగా పరిణమించింది. మోడీకి ఈ మీడియానే అతి పెద్ద ప్రతికూలాంశంగా మారిందని అల్‌జజీర్ సమగ్ర కథనాలు, చర్చలు ప్రచారం చేసింది. న్యూయార్క్ టైమ్స్ ఈ విషయం పతాక శీర్షికతో ప్రచురించింది. దేశంలో కూడా వైర్ న్యూస్ వంటి వెబ్‌సైట్లు ఫోటోలు, కథనాలు ఇచ్చాయి. ఉద్రిక్తత తారాస్థాయికి చేరిన, యుద్ధ మేఘాలు అలుముకున్న, దాడులు జరుగుతున్న ఒక పూర్వ రంగంలో మీడియా ఎంత బాధ్యతా రహితంగా వ్యవహరించిందో తెలుసుకుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. కేవలం నాలుగు రోజుల పరాకాష్టల్లో సాగిన ఈ సాయుధ సంఘర్షణపై కథనాలు ఎలా నడిచాయో వాస్తవాలు ఏమిటో వెనక్కు తిరిగి చూసుకోవడం ఇప్పుడు అందరికీ సాధ్యమే. తెలుగుతో సహా ప్రాంతీయ మీడియా కూడా ఇదే వరవడిలో సాగింది కనుక ఎవరైనా ఈ అంశం స్వయంగా పరిశీలించవచ్చు. కాకపోతే జాతీయ మీడియాలో వచ్చిన వార్తలను తాము ప్రసారం చేశామని ప్రాంతీయ మీడియాలు సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ కోట్ల మంది ప్రజలు వీక్షించే ప్రాంతీయ మీడియా బాధ్యత కూడా తక్కువ కాదు. ఒక విధంగా సామాన్య ప్రజలను చేరేది అదే గనుక మరింత ఎక్కువ బాధ్యత కూడా ఉంటుంది. అసత్యాలపై రాజ్‌దీప్ క్షమాపణభారత్ పాకిస్తాన్ ఘర్షణపై మీడియా అనుసరించిన కథనాల శైలి బయటి దేశం మీదకాక స్వదేశం మీదనే దృష్టి పెట్టినట్లు సాగిందని విమర్శకుల విశ్లేషణ. అంటే దేశంలో వీక్షకులను సంచలన కథనాలతో ఆకట్టుకొని రేటింగ్ పెంచుకోవడం మతాలవారీ విద్వేషాలు పెంచి మైనార్టీలపై ద్వేషం రెచ్చగొట్టడం అనే రెండు లక్షణాలు ఇక్కడ కనిపిస్తాయి. సాధారణంగా సోషల్ మీడియానే ఇందుకు కారణమని చెప్పడం జరుగుతుంది. కానీ ఈ ఘర్షణ సమయంలో ప్రధాన మీడియా అన్నది కూడా ఇందుకు మినహాయింపు కాకపోవడం ఆందోళనకరం. ఆర్ణబ్ గోస్వామి రిపబ్లిక్ టీవీ వంటివి టీవీ స్టూడియోలను యుద్ధ రంగాలుగా మార్చేశాయి. తుపాకుల బొమ్మలు, ఆయుధాలు, చెట్లు నమూనాలతో మరింత ఉద్రిక్తతకు కారణమయ్యాయి. దాడులపై నిరాధారమైన కథనాలిచ్చాయి. ఇది ఎంతవరకు పోయింది? ఏ స్థాయిలో సాగింది? అంటే సీనియర్ సంపాదకుడైన రాజ్‌దీప్ సర్దేశారు ఆధారం లేని కొన్ని కథనాలు చెప్పినందుకు క్షమాపణలు చెప్పుకోవాల్సి వచ్చింది. ఆర్ణబ్ గోస్వామి అందుకు సిద్ధపడలేదు కానీ ఘోరంగా రెచ్చిపోయి వ్యవహరించారు. ఇక్కడ చెప్పుకోవాల్సింది ఏమంటే పాకిస్తాన్ మీడియా కూడా అందుకు ఏమాత్రం తీసిపోని విధంగా అసత్య కథనాలతో ఆవేశం పెంచడానికి పనిచేసింది. ఆ మీడియాని గనుక నమ్మినట్లయితే ఢిల్లీపై దాడి జరిగిందని భావించాల్సి వచ్చేది. ఆర్ణబ్ గోస్వామి కథనాల ప్రకారం 400 డ్రోన్లను భారత సైన్యం ఒక్క దెబ్బతో పేల్చివేసింది. పాకిస్తాన్‌లో సైనిక కుట్రే జరిగిపోయింది. దాడి కకావికలం చేసింది. ఐఎన్ఎస్ విక్రాంత్ బయల్దేరి కరాచీ రేవును ధ్వంసం చేసింది. ఇండియా న్యూస్ టీవీ కథనం ప్రకారం లాహోర్ ధ్వంసమైంది. ఎన్.డి టివి కథనం ప్రకారం ట్యాంకులు కూల్చివేయబడ్డాయి. 17 జె.ఎఫ్ విమానాలను, ఎఫ్ 16 విమానాలను పాకిస్తాన్ నుంచి భారత సైన్యం పట్టుకున్నదని ఇండియా టుడే కథనం ప్రసారం చేసింది. ఆజ్ తక్ చానల్‌లో అంజనా మిశ్రా, శ్వేతా కశ్యప్ ఆవేశపూరితమైన కథనాలు ఇవ్వటమే కాకుండా పాకిస్తాన్ సూసైడ్ దళాలు సైన్యంపై దాడికి కుట్ర పన్నాయని ప్రసారమైంది. ఎ.బి.పి, జీ న్యూస్ లు పాక్ సైనిక దళాల ప్రధాన అధికారి మునీర్‌ను తొలగించేసినట్టు ప్రసారం చేసింది. 450 మంది ప్రైవేట్ సైన్యం దాడి చేస్తున్నట్లుగా అజరు శర్మ కథనం ఇచ్చారు. ఉదాహరణలు చెప్పాలంటే స్థలాభావం అడ్డొస్తుంది. ఇలాంటి కథనాలతో రాజస్థాన్ సరిహద్దుల్లో ప్రజలు చాలా ఆందోళన చెందారని కూడా తర్వాత బయటకు వచ్చింది. ఈ వివరాలన్నింటి నిజానిజాలను ఆల్ట్ న్యూస్, క్వింట్ వంటివి బయటపెట్టాయి. పంజాబ్ కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శర్మ ఈ అసత్య కథనాల సుదీర్ఘ జాబితాను తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు

# కల్పిత ఏకాభిప్రాయ ప్రహసనం....

కారణం ఆయనకే బాగా తెలియాలి కానీ ప్రధాని నరేంద్ర మోడీ పహల్గాంలోని బైసరన్ లోయలో సాగిన అమానుష హత్యాకాండపై పార్లమెంట్‌లో జరిగిన రెండు అఖిలపక్ష సమావేశాలకూ హాజరు కావద్దని నిర్ణయించుకున్నారు. దీనిపై భారతదేశం స్పందన ఎలా వుండాలో చర్చించేందుకు జరిగిన ఆ సమావేశాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఐక్యరాజ్యసమితి టెర్రరిస్టు సంస్థగా నిర్ధారించిన లష్కరే తోయిబాతో ముడిపడిన టెర్రరిస్టులు సాగించిన హత్యలను వారు నిష్కర్షగా ఖండించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే సరైన ప్రతిచర్యలకు తమ మద్దతు ప్రకటించారు. కాల్పుల విరమణ ప్రకటన దాకా ఈ ఏకాభిప్రాయం చెక్కు చెదరకుండా వుంది. మిలిటరీ చర్య ముగిసే వరకూ ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తకుండా సంయమనం పాటించాయి. అయితే తాను, తమ ప్రభుత్వం కాల్పుల విరమణకు దోహదం చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించారు. వాణిజ్యపరమైన పర్యవసానాలు వుంటాయిని తాను హెచ్చరించాకనే భారత్-పాక్ దేశాలు ఒత్తిడికి దిగివచ్చాయని చెప్పారు. ఇది ఆశ్చర్యకరమేగాక సిమ్లా ఒప్పంద స్ఫూర్తిని ఉల్లంఘించేది కూడా. సంప్రదింపులతో పరిష్కారం కోసం ప్రయత్నాలు సాగిన ఫలితంగా కుదిరిన ఒప్పందం అది. రెండు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారానే అన్ని వివాదాలు పరిష్కరించుకోవడానికి కట్టుబడేలా చేసింది. అయినాసరే కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా మార్చేందుకు పాకిస్తాన్ నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ చెప్పింది పూర్తిగా యథాతథంగా తీసుకునేట్టయితే దాని ప్రకారం అది అంతర్జాతీయీకరించబడింది. దీనివల్ల వ్యూహాత్మకంగానూ దౌత్యపరంగానూ తీవ్ర పర్యవసానాలు తప్పవు. భారతీయ అధికారులు, ప్రభుత్వం కూడా ద్వైపాక్షిక చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ జరిగిందని ప్రకటిస్తున్నా చెప్పుకోదగిన గందరగోళం ఏర్పడింది. ఈ ప్రకటనల విశ్వసనీయతపై నిజంగానే అనుమానాలు నెలకొన్నాయి. ఈ ప్రధాన సమస్యతోపాటు అధికారిక వివరణ రావాల్సిన ఇతర విషయాలు కూడా వున్నాయి. ఇవి ముఖ్యంగా సైనిక చర్య చుట్టూ అల్లుకుని వున్నాయి. ప్రధాన మీడియా విద్రూపమైన నిరాధార కథనాలు ప్రచారం చేసిన ఫలితంగా ఇది మరింత అవసరంగా మారింది. వీటిలో కొన్ని వార్తా కథనాలు, మరీ ముఖ్యంగా మే 8 రాత్రి ప్రసారమైనవి ఎంత దారుణంగా నడిచాయంటే భారతీయ మీడియాను అంతర్జాతీయ సమాజం దోషిగా ఈసడించే పరిస్థితి. ఈ అవాస్తవ చిత్రీకరణలు అంతిమంగా దేశ ప్రయోజనాలకే చేటుగా పరిణమించాయి. అందువల్లనే కాల్పుల విరమణ తరువాత పార్లమెంటులో ప్రభుత్వ సాధికార ప్రకటన తప్పనిసరి అవసరంగా తయారైంది. ఐ.ఎం.ఎఫ్ యాజమాన్యం ఏ అభ్యంతరాలు లేకుండా పాకిస్తాన్‌కు లక్ష కోట్ల డాలర్ల రుణం మంజూరు చేసినప్పుడు%ౌ%స్పష్టంగా మన దౌత్యపర వైఫల్యం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం సాధికారికంగా చేసే ప్రకటన, దానిపై సభలో క్రమబద్ధమైన చర్చను అనుమతించడం ద్వారా దేశంలో నిజమైన ఒక ఏకాభిప్రాయం రూపొందేది. అలాంటి ప్రక్రియ వల్ల పారదర్శకత వచ్చేది. రాజకీయ క్షేత్రంలో వివిధ రకాలుగా అల్లుకునిపోయిన భిన్న, బహుళ దృక్పథాలను సమ్మిళితం చేయడం సాధ్యమయ్యేది. జాతీయ ఏకాభిప్రాయం అనేది బలవంతంగా రుద్దిందో లేక కృత్రిమంగా వండిందో కాక నిజమైన రూపంలో ముందుకొచ్చేది. ఈ రూపకల్పనలో భిన్న దృక్పథాలు వ్యక్తం చేసే అవకాశముండటం ఒక కీలకమైన అంశం. అయినా సరే ప్రభుత్వం ప్రత్యేక సమావేశం జరపాలన్న కోర్కెకు సానుకూలంగా స్పందించడానికి నిరాకరించింది. కారణాలు వారికే బాగా తెలియాలి. అందుకు బదులుగా టెర్రరిజంను, దాని వెనక వున్న వారిని ఖండించడంలో రాజకీయ పార్టీలు చూపిన ఏకాభిప్రాయం విశాల జాతీయ ఏకాభిప్రాయంగా ప్రచారం చేసుకోవచ్చని భావించింది. సైనిక చర్య సందర్భంలో




భారతీయులు తమ ప్రభుత్వాన్ని తామే విమర్శించారని ఒక పాకిస్తాన్ విలేకరి అడిగితే విదేశాంగ శాఖ కార్యదర్శి సరిగ్గానే స్పందించారు. భారత దేశంలో సజీవమైన ప్రజాస్వామ్యం వుంది గనక ప్రభుత్వం ప్రజలకు జవాబుదారుగా వుంటుందన్నారు. నిజంగానే భారత రాజ్యాంగం దాని లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర లక్షణాలు దేశ విదేశీ సవాళ్ళను ఎదుర్కోవడంలో మన ప్రధాన శక్తిగా వున్నాయి. ఇది దేశం తనను తాను సందర్శించుకునే సమయం. సముచితమైన పారదర్శకమైన ప్రజాస్వామిక చర్చతో ఒక నిజమైన జాతీయ ఏకాభిప్రాయం రూపొందించుకోవడంలో నిమగం కావలసిన మరో సందర్భం. దాన్ని కృత్రిమంగా తయారు చేయడం కుదరదు. ఈ పూర్వ రంగంలో ప్రభుత్వం రాజకీయ ఐక్యతను దౌత్యపరమైన చొరవకు పెంచుకునే సాధనంగా చూపించుకోవడానికి ప్రయత్నాలు చేసింది. అయితే సరైన జాతీయ ఏకాభిప్రాయం పునాదిగా లేకపోతే ఈ దౌత్యపరమైన అనుకూలత స్థిరంగా నిలబడజాలదు. అయినా భారత దేశపు నికరమైన, నిలకడైన బలం దాని రాజ్యాంగ మౌలిక విలువలలో వుంది. సీమాంతర ఉగ్రవాద సవాలును ఎదుర్కొవడానికి ఈ విలువలనే ద్విగుణీకత శక్తితో ముందుకు తీసుకుపోవాలి.